క్లుప్తంగా

ఇందిరాగాంధీకి ఘన నివాళి



నూతనకల్‌లో ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నూతనకల్ : మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఇందిరాగాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. దేశాభివృద్ధి కోసం ఇందిరాగాంధీ ఎన్నో సంస్కరణలు ప్రవేశపెట్టారని తెలిపారు. ఆమె చివరి రక్తపు బొట్టు వరకు కూడా దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడడం కోసం కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళ్లెం కృష్ణారెడ్డి, మహేశ్వరం చంద్రకళ, బొడ్డుపల్లి అంజయ్య, మంజుల, ఇమ్మారెడ్డి రాజబహదూర్ రెడ్డి, జటంగి గణేష్, పసుల అశోక్, ఎండీ ఫజురుల్లా, మహేష్, మేడిపల్లి అశోక్, నకిరేకంటి మధు తదితరులు పాల్గొన్నారు.

సామేల్‌ను గెలిపించాలి

తిరుమలగిరి : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మార్కెట్ చైర్‌పర్సన్ మూల అశోక్‌రెడ్డి కోరారు. ఆదివారం తిరుమలగిరిలో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, పేరాల వీరేష్, కౌన్సిలర్ బత్తుల శ్రీను, మోహన్, రషీద్, రాజు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

నాగారం : తుంగతుర్తి కాంగ్రెస్ అభ్యర్థి మందుల సామేల్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆదివారం ఫణిగిరిలో కాంగ్రెస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో వల్లల భాను ప్రకాశ్, జాన్‌వెస్లీ, శేఖర్‌రెడ్డి, ఆలకుంట్ల బాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : తుంగతుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేల్‌ను ఆ పార్టీ కిసాన్‌సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ ముద్దిరెడ్డి మధుసూధన్‌రెడ్డి ఆదివారం మండల కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు అశోక్, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక

అర్వపల్లి : జాజిరెడ్డిగూడేనికి చెందిన సంగెం మధు, మర్రిపల్లి నాగరాజుతో పాటు కొంత మంది ఆదివారం కాంగ్రెస్‌లో చేరారు.

కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

మునగాల : మండలంలోని విజయరాఘవపురంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కార్యాలయాన్ని ఆదివారం పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థికి గ్రామంలో అత్యధిక మెజార్టీ తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో మండల నాయకులు నల్లపాటి శ్రీనివాస్, కాసర్ల బోస్, కొలిశెట్టి బుచ్చిపాపయ్య, ఎలక నరేందర్‌రెడ్డి, రేపాల ఎంపీటీసీ సాంపంగు మోహన్, బత్తిని లక్ష్మీ నారాయణ, సుంకర పిచ్చయ్య, నా గేశ్వర రావు, సతీష్, శివ, నరేష్, ప్రవీణ్, రాజశేఖర్, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో అన్నదానం

మునగాల: మండల కేంద్రం శివారులోని శ్రీహరిహరసుత అయ్యప్పస్వామి దేవాలయం ఆవరణలో ఆదివారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ తడకమళ్ల శ్రీనివాసాచారి గురుస్వామి మాట్లాడుతూ అన్నదాన కార్యక్రమానికి 2400 మంది అయ్యప్ప మాలధారులు హాజరైనట్లు తెలిపారు. అన్నదానానికి కలకోవకు చెందిన కందిబండ శ్రీనివాసరావు- రమాదేవి దంపతులు, తాడువాయికి చెందిన వీరమల్ల సైదులు -వినోద దంపతులు సహకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో గురుస్వాములు వల్లోజు వెంకన్న, కుందూరు పుల్లారెడ్డి, తంగెళ్ల సాంబ, బొబ్బిలి సంజీవరెడ్డి, కొమ్ము ఈదారావు, రచ్చా శ్రీనివాస్, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా తెలంగాణ

- మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి



సూర్యాపేట : పద్మశాలీల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి

సూర్యాపేట : కేసీఆర్ నాయకత్వంలో పదేళ్ల కాలంలో కరువు, ఆకలి చావులు, ఆత్మహత్యలు లేని తెలంగాణ నిర్మితమైందని మంత్రి, సూర్యాపేట బీఆర్‌ఎస్ అభ్యర్థి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. జిల్లా పద్మశాలీ సంఘం అధ్యక్షుడు అప్పం శ్రీనివాస రావు అధ్యక్షతన సూర్యాపేటలో జరిగిన పద్మశాలీల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు అనేకమంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. ఆనాటి ప్రభుత్వాలు నేతన్నల కష్టాలను పట్టించుకోలేదని అన్నారు. పేదల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అన్నారు. ఫలితంగా ఆత్మహత్యలు, ఆకలి చావులు లేని తెలంగాణ రాష్ట్ర నిర్మాణం సాధ్యమైందని తెలిపారు. పేదింటి ఆడపిల్లల వివాహానికి కల్యాణ లక్ష్మి పథకం, రైతుల సంక్షేమం కోసం రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. ఈసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పద్మశాలీ మహిళలకు మేలు చేసే విధంగా సౌభాగ్య లక్ష్మి పథకం అమలు చేస్తామని, ప్రతి మహిళకు నెలకు రూ.3500 సహాయం అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామ శ్రీనివాస్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు గండూరి ప్రకాష్, మిట్టకోల యుగంధర్, దూలం నగేష్, మోత్కూరు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

జగదీష్‌రెడ్డితోనే సూర్యాపేట అభివృద్ధి సాధ్యం

సూర్యాపేట : ఆరు దశాబ్దాల కాలంగా వెనుకబడిన సూర్యాపేటను పదేళ్లలో అభివృద్ధి చేయడం మంత్రి జగదీష్‌రెడ్డికే సాధ్యమైందని సూర్యాపేట బీఆర్‌ఎస్ అభ్యర్థి జగదీష్‌రెడ్డి సతీమణి సునీత అన్నారు. సూర్యాపేటలోని 28, 48వ వార్డుల్లో ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. బీఆర్‌ఎస్ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. మరోవైపు 15వవార్డులో మంత్రి కుమారుడు వేమన్ రెడ్డి, తండ్రి రామచంద్రారెడ్డి, సోదరి కట్టా రేణుక శేఖర్‌రెడ్డిలు గడపగడపకూ తిరుగుతూ బీఆర్‌ఎస్ చేపట్టబోయే సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం చేశారు.



సూర్యాపేటలోని 28వ వార్డులో ప్రచారంలో పాల్గొన్న మంత్రి జగదీష్ రెడ్డి సతీమణి సునీత



15వ వార్డులో ప్రచారంలో పాల్గొన్న జగదీష్‌రెడ్డి కుమారుడు వేమన్‌రెడ్డి, తండ్రి రామచంద్రారెడ్డి

జగదీష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

చివ్వెంల : మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జూలకంటి జీవన్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం బీఆర్‌ఎస్ కృషి చేస్తోందన్నారు. ఈ సందర్భంగా జగన్నాయక్ తండాకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, దొంగరి కోటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

దళితుల ఆత్మబంధువు కేసీఆర్

ఆత్మకూర్(ఎస్) : దళితుల ఆర్థిక స్వావలంబనకు దళితబంధు పథకం ప్రవేశపెట్టిన దళితుల ఆత్మబంధువు కేసీఆర్ అని సీనియర్ న్యాయవాది, దళిత నాయకుడు తల్లమల్ల హసేన్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని కందగట్ల, నెమ్మికల్, పాత సూర్యాపేట, ఏనుబాముల గ్రామాల్లో ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో జిలకర చంద్రమౌళి, సైదులు, చిప్పలపల్లి చిరంజీవి, మీసాల శ్రీనివాస్, దళిత నాయకులు గోలి సాంబయ్య, దాసరి దేవయ్య, గాజుల నర్సయ్య పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : సూర్యాపేటను అభివృద్ధి చేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డికే ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూర్యాపేట న్యాయవాదులు కోరారు. ఆదివారం వారు అనాజిపురం, నాగులపాటి అన్నారం, భక్తాళాపురం, ధర్మాపురం తదితర గ్రామాల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది తల్లమళ్ల హస్సేన్, బీఆర్‌ఎస్ న్యాయవిభాగం నాయకుడు జిలకర చంద్రమౌళి మాట్లాడుతూ సూర్యాపేటలో అభివృద్ధి కొనసాగాలంటే కారు గుర్తుకు ఓటెయ్యాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అనుములపురి సైదులు, చిరంజీవి, శ్రీనివాస్, సాంబయ్య, దేవయ్య, నర్సయ్య పాల్గొన్నారు.

అభివృద్ధి నిరోధకులను ఓడించాలి

సూర్యాపేట అభివృద్ధికి అడ్డుపడే నాయకులను ఓడించాలని ఎంపీపీ నెమ్మాది భిక్షం అన్నారు. ఆదివారం లింగాల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి మంత్రి జగదీష్‌రెడ్డిని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి వెంకన్న, నల్లపు శ్రీనివాస్, రణపంగ సైదులు, దాచేపల్లి సుధాకర్, రణపంగ దుర్గయ్య, సైదులు, నర్సయ్య, మామిడి శ్రీధర్‌గౌడ్, నూకల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

జగదీష్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలి

మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా వికలాంగులు పని చేయాలని బీఆర్‌ఎస్ వికలాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు నయీమ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వికలాంగుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి వికలాంగుడు ఇంటింటి ప్రచారం నిర్వహించి మంత్రి జగదీష్‌రెడ్డి చేసిన అభివృద్ధి పథకాలను వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు మల్లారెడ్డి, పేర్ల సోమయ్య, రామలింగం, వెంకన్న, హుస్సేన్, రవి, ఇంద్రసేనారావు, రాధాకృష్ణ, వినోద్, గోపి తదితరులు పాల్గొన్నారు.



పెన్‌పహాడ్: లింగాలలో ప్రచారం..



పెన్‌పహాడ్ : ప్రచారం చేస్తున్న న్యాయవాదులు



చివ్వెంల : బీఆర్‌ఎస్‌లో చేరుతున్న నాయకులు



మాట్లాడుతున్న వికలాంగుల సంఘం అధ్యక్షుడు

అయ్యప్ప మాలధారణతో ప్రశాంతత



అన్నదానం చేస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి

సూర్యాపేట : అయ్యప్ప దీక్ష వల్ల ఏకాగ్రత, క్రమశిక్షణ, ప్రశాంతత, ఆరోగ్యం, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేటలోని విద్యానగర్‌లో శ్రీ ధర్మశాస్త అన్నదాన సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై అన్నదానం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. సన్మార్గంలో నడవడానికి అయ్యప్పస్వామి మాలధారణ దోహదపడుతుందని తెలిపారు. ప్రతి దీక్షాపరుడిలో అయ్యప్ప స్వామి కొలువై ఉన్నాడని.. దీక్షాకాలంలోనే కాకుండా ఆ సుగుణాలను జీవితాంతం పాటించాలని మండల దీక్ష చెబుతోందని అన్నారు. భక్తి పారవశ్యంతో, అకుంఠిత దీక్షతో స్వాములు 41 రోజులు దీక్ష చేయడం అభినందనీయమన్నారు. చన్నీటి స్నానంతో రోగాలు దూరమవుతాయని, చెప్పులు లేకుండా నడవడంతో రక్తప్రసరణ మెరుగవుతుందని తెలిపారు. ఏకభుక్తంతో శరీరాకృతి మారుతుందన్నారు. అయ్యప్పస్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.

ఘనంగా వన సమారాధన వేడుకలు



పారాయణంలో పాల్గొన్న మహిళలు

చివ్వెంల : దురాజ్‌పల్లి శివారులోని బ్రాహ్మణ విప్రహిత సదన్ భవనంలో స్పిరిచ్యువల్ సర్వీస్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం కార్తీక సమారాధన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేదపండితులు మంత్రమూర్తి మనోహర శర్మ, పుల్లాభట్ల క్రిష్ణమూర్తిలు మహాశివుడికి రుద్రాభిషేకం నిర్వహించారు. వాస్తు పూజ, ధన్వంతరి పూజ, ధన్వంతరి హోమం చేపట్టారు. లలితా సహస్ర నామ పారాయణం, శ్రీవిష్ణు నామ పారాయణం నిర్వహించారు. సాంస్కృతిక కార్యకమాలు నిర్వహించి, ప్రతిభ కనబర్చిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం కార్తీక వన భోజనాలు చేశారు. ఈ కార్యకరమంలో నియోగి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండారు రామ్‌ప్రసాద్ రావు, స్పిరిచ్యువల్ సొసైటీ అధ్యక్షుడు ఆదుర్తి రామయ్య, బంధకవి క్రిష్ణమోహన్, పూర్ణచందర్‌రావు, సింగయ్య, శేషగిరిరావు, షేరాజ్, శ్రీనివాస్‌రావు, రమేష్‌చంద్ర, చకిలం ఫణికుమార్, ప్రేమ్‌సాగర్, కోటేశ్వర్‌రావు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పథకాలన్నీ మోసపూరితమే..

- సూర్యాపేట బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు



బీజేపీలో చేరుతున్న వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న సంకినేని వెంకటేశ్వరరావు



సూర్యాపేటలో ప్రచారం నిర్వహిస్తున్న సంకినేని

దురాజ్‌పల్లి : సీఎం కేసీఆర్ ప్రభుత్వం ప్రకటిస్తున్న పథకాలు ప్రజలను మోసం చేసే పథకాలేనని సూర్యాపేట నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పీఎస్‌ఆర్ టౌన్ షిప్‌లో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, గృహలక్ష్మి పథకాల పేరుతో మంత్రి జగదీష్‌రెడ్డి మరోమారు సూర్యాపేట జిల్లా ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నాడని విమర్శించారు. సూర్యాపేటలో ఏ పనులు ప్రారంభించినా వాటిని కేవలం ఒక కాంట్రాక్టర్‌కు మాత్రమే అప్పగించి మంత్రి భారీగా ముడుపులు అందుకుంటున్నాడని ఆరోపించారు. పేదలకు ఇళ్ల నిర్మాణం చేయడానికి తొమ్మిదేళ్లు పట్టిందని, కానీ ఆయన క్యాంప్ ఆఫీస్ నిర్మాణాన్ని తొమ్మిది నెలల్లోనే పూర్తి చేసుకున్నాడని తెలిపారు. పేదల సంక్షేమం పట్టని మంత్రి ఓట్ల కోసం పేదల చుట్టూ తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు.

బీజేపీలోకి కొనసాగుతున్న వలసల జోరు..

నియోజకవర్గంలో బీజేపీలోకి వలసల జోరు కొనసాగుతుందని, ప్రజల సంక్షేమానికి పాటుపడేది బీజేపీ మాత్రమేనని సూర్యాపేట బీజేపీ అభ్యర్థి సంకినేని వెంకటేశ్వరరావు అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఇమాంపేట మాజీ ఎంపీటీసీ సూర సంధ్యా వెంకన్న, ఆత్మకూరు (ఎస్) మండలం రామోజీ తండా వార్డు మెంబర్ బానోత్ పద్మ, చివ్వెంల మండలం జగన్ తండాకు చెందిన గిరిజనులు సుమారుగా 200 మంది బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లకు రాజీనామా చేసి బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి ఓట్లేస్తే గిరిజనులు నష్టపోతారని అన్నారు.

ప్రజాదరణ ఉన్న నేతలకు ప్రాధాన్యం



ఆత్మకూర్ (ఎస్) : కాకి కృపాకర్‌రెడ్డి, జార్జిరెడ్డిలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న రాంరెడ్డి దామోదర్‌రెడ్డి



భానుపురి : 14వ వార్డులో పార్టీలో చేరుతున్న బీఆర్‌ఎస్ నాయకుడు పంతంగి దశరథ

ఆత్మకూరు (ఎస్) : గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేసే కాకి సోదరుల కుటుంబాలకు ప్రాధాన్యం కల్పిస్తామని మాజీ మంత్రి, సూర్యాపేట కాంగ్రెస్ అభ్యర్థి రామిరెడ్డి దామోదర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం కొత్త తండా, బోరింగ్ తండా, ఆత్మకూరు, నెమ్మికల్లు గ్రామాల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. దశాబ్దాలుగా ఆత్మకూరు మండలంలో ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తున్న కాకి సోదరుల కుటుంబాలను ఎన్నికల సమయంలో మాయమాటలు చెప్పి ఉపయోగించుకుంటారు తప్ప వారికి తగిన ప్రాధాన్యం కల్పించడం లేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో పోరాడి రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న కాకి సోదరులు.. టీఆర్‌ఎస్ అధికారంలోకి రాగానే అణచివేతకు గురయ్యారని తెలిపారు. మంత్రి జగదీష్‌రెడ్డి ప్రజాదరణ ఉన్న నేతలను తొక్కి పట్టారని విమర్శించారు. గ్రామాల్లో సుదీర్ఘ కాలంగా ఉన్న సమస్యలను కాంగ్రెస్ అధికారంలోకి వస్తే వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం, పాతర్లపహాడ్ స్టేజీ, బోరింగ్ తండా, ఆత్మకూరు, ఏపూరు, రామన్నగూడెం, నెమ్మికల్ గ్రామాల నుంచి కాకి సోదరుల సానుభూతిపరులు సుమారు 2000 మంది బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేసి కాకి కృపాకర్ రెడ్డి, దయాకర్ రెడ్డి కుమారుడు జార్జి రెడ్డిల ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. ఆత్మకూరు నుంచి నెమ్మికల్ వరకు సుమారు 5000 మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో కాకి లక్ష్మమ్మ, మాజీ ఎంపీపీ యాతాకుల పున్నమ్మ, మల్లయ్య, మాజీ సర్పంచ్‌లు లక్ష్మయ్య, సత్యం, రాంరెడ్డి, ఉప్పలయ్య, కొప్పుల శేఖర్ రెడ్డి, కాకి రంగారెడ్డి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో చెవిటి వెంకన్నయాదవ్, ధర్మార్జున్, శనగాని రాంబాబు గౌడ్, కందాల వెంకట్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డి, రాజేశ్వర్ రావు, గుడిపాటి నర్సయ్య, శ్రీనివాస్ రెడ్డి, సీపీఐ నాయకులు గోపగాని రవి పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి

భానుపురి : సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పీసీసీ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వర్ రావు కోరారు. ఆదివారం పట్టణంలోని 45వ వార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొని మాట్లాడారు. అలాగే 40వ వార్డులో కాంగ్రెస్ లీగల్ సెల్ ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. 14వ వార్డులో బీఆర్‌ఎస్ నాయకుడు పంతంగి దశరథగౌడ్ ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ అభ్యర్థి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి తనయుడు సర్వోత్తమ్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేశారు.

బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణ సమగ్రాభివృద్ధి సాధ్యం

- తుంగతుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి కిషోర్



శాలిగౌరారం : జాలోనిగూడెంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్



తిరుమలగిరిలో ఎమ్మెల్యే కిషోర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న నాయకులు



శాలిగౌరారం : తిరుమలరాయినిగూడెంలో కిషోర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న నాయకులు

శాలిగౌరారం : బీఆర్‌ఎస్‌తోనే తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి సాధ్యమని తుంగతుర్తి నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. శాలిగౌరారం మండలంలోని అడ్లూరు, జాలోనిగూడెం, తిరుమలరాయునిగూడెం గ్రామాల్లో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆకారం గ్రామంలోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్‌రెడ్డి, మండల అధ్యక్షుడు అయితగోని వెంకన్న, ఎంపీపీ గంట లక్ష్మమ్మ, జెడ్పీటీసీ ఎర్ర రణీల, వైస్‌ఎంపీపీ కందుల అనితారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ తాళ్లూరి మురళి, వైస్‌చైర్మన్ చామల మహేందర్‌రెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ గుండా శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శేఖర్‌బాబు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తొండ, కేఆర్‌కే తండాలకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే కిషోర్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిలో అశోక్, విజయ్, చంద్రమోహన్, నరేష్, చిరంజీవి, హుస్సేన్, సంతోష్ ఉన్నారు.

బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

గాదరి కిషోర్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి గాదరి కమల కోరారు. ఆదివారం 7వ వార్డులో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ చైర్‌పర్సన్ కొమ్మినేని స్రవంతిసతీష్‌కుమార్, ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, కౌన్సిలర్లు ప్రియలతా రాముగౌడ్, శ్రీలత, సరిత, రజనీకాంత్, సురేష్, రవీందర్‌రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

అర్వపల్లి : బీఆర్‌ఎస్‌నే మళ్లీ గెలిపించాలని ఎమ్మెల్యే కిషోర్ సతీమణి గాదరి కమల అన్నారు. ఆదివారం అర్వపల్లిలో జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపికాయుగేంధర్ రావుతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీలు మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, స్నేహలత, జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, మార్కెట్ చైర్మన్ కె. స్రవంతిసతీష్, మాజీ ఎంపీపీ దావుల మనీషా, మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, బొడ్డు రామలింగయ్యయాదవ్, మొరిశెట్టి ఉపేందర్, స్థానిక సర్పంచ్ బైరబోయిన సునీతారామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్, ఉపసర్పంచ్ ప్రభాకర్ పాల్గొన్నారు.

కిషోర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

గాదరి కిషోర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్ అన్నారు. ఆదివారం ఉయ్యాలవాడ గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్టల నర్సయ్య, ఉపసర్పంచ్ సుశీల, గుండె ఈశ్వర్, తొట్ల శ్రీను, సత్తయ్య, వెంకన్న, సోమయ్య, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : బీఆర్‌ఎస్ ప్రభుత్వంతోనే రాష్ట్రంలో సంక్షేమ పాలన అమలవుతుందని రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్ అన్నారు. మండలంలోని చౌళ్లతండాలో ఆదివారం ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్దన్‌రెడ్డి, సూరినేని నర్సింహారావు, ఎంపీటీసీ శిరంశెట్టి వెంకన్న, సర్పంచ్‌లు దామెర్ల వెంకన్న, లావుడ్యా వెంకన్న, వడ్డాణం మధుసూదన్, బీఆర్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

తుంగతుర్తి : కారు గుర్తుకు ఓటేసి తుంగతుర్తి బీఆర్‌ఎస్ అభ్యర్థి గాదరి కిషోర్‌కుమార్‌ను గెలిపించాలని గానుగుబండ, బండరామారం గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు గుండగాని రాములుగౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య, సర్పంచ్ నల్లు రామచంద్రారెడ్డి, శ్రీనివాస్, దుర్గయ్య, పరమేష్, గడ్డం ఉప్పలయ్య, రమేష్, బీఆర్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగారం : గాదరి కిషోర్‌ను గెలిపించాలని ఆదివారం ఫణిగిరిలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఫణిగిరిలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో లాజర్, మహేష్, రాజు, యాదగిరి పాల్గొన్నారు.



అర్వపల్లి : ఉయ్యాలవాడలో ప్రచారం..



తిరుమలగిరిలో ప్రచారం చేస్తున్న గాదరి కమల



తుంగతుర్తి : గానుగుబండలో..



నాగారం : ఫణిగిరిలో..

బీజేపీతోనే అన్నివర్గాల సంక్షేమం



తిరుమలగిరి : తొండ గ్రామంలో ప్రచారంలో మాట్లాడుతున్న కడియం రామచంద్రయ్య

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్రంలో అన్నివర్గాల సంక్షేమం, అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుందని తుంగతుర్తి బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్య అన్నారు. ఆదివారం తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్రంలో బూటకపు వాగ్దానాలతో రెండవసారి అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వలేదని, నిరుద్యోగ భృతి ఇవ్వలేదని అన్నారు. సామాన్య, పేద ప్రజలకు కనీసం రేషన్ కార్డులు కూడా ఇవ్వలేని ప్రభుత్వం బీఆర్‌ఎస్ అని తెలిపారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌లు ఒక్కటేనని అన్నారు. బీజేపీని గెలిపిస్తే రైతులకు గిట్టుబాటు ధర వస్తుందని, పేదలకు ఉచితంగా 4 గ్యాస్ సిలిండర్లు అందజేస్తామని తెలిపారు. సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కాప రవికుమార్, మల్లెపాక సాయిబాబా, ఎం.యాదగిరి, వై.దీన్‌దయాళ్, వేల్పుల శ్రీనివాస్, నరేష్, సోమయ్య, చిరంజీవి, మహేందర్ పాల్గొన్నారు.

స్థానికుడైన రామచంద్రయ్యను గెలిపించాలి

అర్వపల్లి : తుంగతుర్తి అసెంబ్లీ ఎన్నికల్లో స్థానికుడైన కడియం రామచంద్రయ్యకు ప్రజలు ఓట్లేసి గెలిపించాలని బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం రామచంద్రయ్య సతీమణి కడియం సరస్వతి కోరారు. ఆదివారం అర్వపల్లిలో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. బీజేపీని గెలిపిస్తే కేంద్ర ప్రభుత్వ సహకారంతో అత్యధికంగా నిధులు తెచ్చి అభివృద్ధి చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పగిళ్ల శంకర్, బండారి శైలజ, కూరశంకర్, మారపాక రాములు, నల్లు దుష్యంత్‌రెడ్డి, జిన్న అశ్విన్, కీర్తి వెంకటేశ్వర్లు, చవ్వ సురేష్, అనిల్, బింగి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిపై పోలీసుల కళాజాతా

మునగాల : మునగాల పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యాత్మక గ్రామాలైన నరసింహులగూడెం, కలకోవలలో ఆదివారం ఎన్నికల నియమావళిపై పోలీసు కళాజాతా బృందం, పోలీసు సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా గ్రామప్రజలు సహకరించాలని కోరారు. ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు కోదాడ డీఎస్పీ, మునగాల సీఐ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు మునగాల స్టేషన్ ఏఎస్‌ఐ మల్సూర్ తెలిపారు. కళాబృందం సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

స్నేహితుల చేయూత

మఠంపల్లి : మండల కేంద్రానికి చెందిన ఆనెపు కోటాచారి గుండెజబ్బుతో బాధపడుతున్నాడు. దీంతో మండల కేంద్రంలోని వీవీ హైస్కూల్‌లో 1998- 99 టెన్త్ బ్యాచ్ విద్యార్థులు కోటాచారి వైద్య ఖర్చుల కోసం రూ.70వేల విరాళం సేకరించారు. ఆ నగదును ఆదివారం బాధితుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు వాషి, సుధాకర్, గౌస్, అంజి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

తిరుకల్యాణ మహోత్సవం కరపత్రం ఆవిష్కరణ

మునగాల : మండలంలోని నర్సింహాపురంలో శ్రీ కోదండరామస్వామి తిరుకల్యాణ మహోత్సవాలను జయప్రదం చేయాలని గ్రామపెద్దలు కోరారు. ఆదివారం గ్రామంలో తిరుకల్యాణ మహోత్సవాల కరపత్రం ఆవిష్కరించి మాట్లాడారు. ఈనెల 27 రాత్రి 12గంటలకు స్వామి వారి కల్యాణం, 28న ఉదయం పదిగంటలకు రంగనాథస్వామి కల్యాణం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆలయ, ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు ముడుంబా శేషాచార్యులు, ఉపసర్పంచ్ అల్లి పద్మ, గ్రామపెద్దలు బొమ్మ చినవెంకన్న, కారింగుల సైదులు, వేమూరి సత్యనారాయణ, అల్లి చిన రామయ్య, కేశగాని వెంకన్న పాల్గొన్నారు.

ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

గరిడేపల్లి: కుత్బుషాపురం గ్రామంలోని శ్రీ సీతారామలింగేశ్వరస్వామి ఆలయంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవాన్ని ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారులు ఇరువంటి చంద్రశేఖరశర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. వేడుకల్లో ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.